https://teluguislam.net



# సమాధిలో శిక్షలు - వాటి రకాలు

## 110వ అంశం :

అవిశ్వాసి, కపటి మరియు పాపాత్ముడైన మనిషికి సమాధిలో ఈ క్రింద పేర్కొనబడిన పదిరకాల శిక్షలు లేక వాటిలో కొన్ని విధించబడతాయి.

1) సమాధిలో తీవ్రమైన భయాందోళనల శిక్ష
2) స్వర్గం కోల్పోయిన దుఃఖ శిక్ష
3) నరకపు విషపూరితమైన వేడి గాలి శిక్ష
4) నరకంలోని భయంకరమైన స్థాన దర్శన శిక్ష
5) అగ్ని పడక శిక్ష
6) అగ్ని వస్త్రాల శిక్ష
7) సమాధి గోడల మధ్య నలగటం
8) ఇనుప గదలతో కొట్టబడే శిక్ష
9) పాములు, తేళ్లు కుట్టే శిక్ష
10) దుష్కర్మలు అత్యంత వికృత మనిషి రూపంలో వచ్చి భయపెట్టే శిక్ష.

గమనిక :- పైన పేర్కొనబడిన అన్నిరకాల శిక్షలకు సంబంధించిన హదీసులు రాబోయే అంశాల క్రింద చూడండి.

## 111వ అంశం :

పాపాత్ముడైన మనిషి సమాధిలో తీవ్ర భయాందోళనా స్థితిలో లేచి కూర్చుంటాడు.

## 112వ అంశం :

ప్రశ్నోత్తరాల్లో విఫలుడైన పాపాత్ముడికి ముందు స్వర్గ దర్శనం చేయించి "అల్లాహ్ నీకు అందకుండా చేసింది ఈ స్వర్గమే" అని చెప్పటం జరుగుతుంది.

## 113వ అంశం :

స్వర్గదర్శనం తర్వాత పాపాత్ముడికి నరకంలోని అతని నివాసస్థలం చూపెట్టబడుతుంది.

https://teluguislam.net



## 114వ అంశం :

పాపాత్ముడు ఇస్లాం గురించి ఏ సందేహంతోనయితే జీవితం గడిపాడో ప్రళయదినాన అతన్ని అదే సందేహస్థితిలో లేపబడే "శుభవార్త" అతనికి తెలియజేయబడుతుంది.

عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا قَالَتْ : قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ ((وَ اِذَا كَانَ الرَّجُلُ السَّوْءُ أُجْلِسَ فِيْ قَبْرِهٖ فَزِعًا مَشْغُوْفًا ، فَيُقَالُ لَهٗ فَمَا كُنْتَ تَقُوْلُ ؟ فَيَقُوْلُ : سَمِعْتُ النَّاسَ يَقُوْلُوْنَ قَوْلاً فَقُلْتُ كَمَا قَالُوْا. فَيُفْرَجُ لَهٗ فُرْجَةٌ اِلَى الْجَنَّةِ ، فَيَنْظُرُ اِلٰى زَهْرَتِهَا وَ مَا فِيْهَا ، فَيُقَالُ لَهٗ : اُنْظُرْ اِلٰى مَا صَرَفَ اللّٰهُ عَنْكَ . ثُمَّ يُفْرَجُ لَهٗ فُرْجَةٌ قِبَلَ النَّارِ فَيَنْظُرُ اِلَيْهَا يَحْطِمُ بَعْضُهَا بَعْضًا ، وَ يُقَالُ : هٰذَا مَقْعَدُكَ مِنْهَا ، عَلَى الشَّكِّ كُنْتَ وَ عَلَيْهِ مِتَّ ، وَ عَلَيْهِ تُبْعَثُ اِنْ شَاءَ اللّٰهُ . ثُمَّ يُعَذَّبُ)) رَوَاهُ اَحْمَدُ (صحيح)

హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: పాపాత్ముణ్ణి సమాధిలో లేపి కూర్చోబెట్టినప్పుడు అతను విపరీతమైన భయాందోళనలకు లోనై ఉంటాడు. అతన్ని "నువ్వు (ప్రపంచంలో దేవుడు, దైవప్రవక్త గురించి) ఏమనేవాడివి?" అని అడిగితే, అందుకతను "జనం ఏది చెబుతుండగా విన్నానో నేనూ అదే చెబుతూ ఉన్నాను" అని అంటాడు. అప్పుడు అతని కోసం స్వర్గం వైపు ఒక రంధ్రం చేయబడుతుంది. అతను స్వర్గ రమణీయతను, అందులోని ఇతర అనుగ్రహాలను చూస్తాడు. అతనితో "చూడు, అల్లాహ్ నీకు దొరక్కుండా చేసింది ఈ స్వర్గాన్నే" అని చెప్పబడుతుంది. తర్వాత అతనికోసం నరకంవైపు ఒక రంధ్రం చేయబడుతుంది. అక్కడ అతను నరకాగ్నిలోని ఒక భాగం మరో భాగాన్ని తింటుండటం చూస్తాడు. అతనితో "ఇది నీ నివాసస్థలం. నువ్వు సందేహంలో జీవితం గడిపావు. సందేహంతోనే మరణించావు. దైవం తలిస్తే తిరిగి ఆ సందేహంతోనే లేస్తావు" అని చెప్పబడుతుంది. ఆ తర్వాత అతన్ని శిక్షకు గురిచేయటం జరుగుతుంది.

(అహ్మద్ - సహీహ్)[1]

## 115వ అంశం :

ముంకిర్ నకీర్ దూతలు అవిశ్వాసుల్ని చాలా కరకుగా గద్దించే ధోరణిలో ప్రశ్నిస్తారు.

## 116వ అంశం :

ప్రశ్నోత్తరాల్లో విఫలుడయ్యే అవిశ్వాసిని, కపటిని దూతలు ఇనుపగదలతో రెండు చెవుల మధ్య కొడతారు. దాంతో అతను చాలా భయంకరంగా అరవటం, కేకలు

---

1) ముహియుద్దీన్ దీబ్‌గారి అత్తర్‌గీబ్ వత్తర్‌హీబ్ గ్రంథం నాల్గో సంపుటి 5220వ హదీసు.

https://teluguislam.net



వేయటం ప్రారంభిస్తాడు. ఆ శబ్దాన్ని జిన్నాతులు, మానవులు తప్ప మిగతా సృష్టిరాశులన్నీ వింటాయి.

عَنْ انسِ بْنِ مَالِكٍ رَضِيَ اللّٰهُ عَنْهُ اَنَّ رَسُوْلَ اللّٰهِ ﷺ دَخَلَ نَخْلاً لِبَنِي النَّجَارِ فَسَمِعَ صَوْتًا فَفَزِعَ فَقَالَ مَنْ اَصْحَابُ هٰذِهِ الْقُبُوْرِ؟ قَالُوْا يَا رَسُوْلَ اللّٰهِ ﷺ نَاسٌ مَاتُوْا فِي الْجَاهِلِيَّةِ فَقَالَ ((تَعَوَّذُوْا بِاللّٰهِ مِنْ عَذَابِ النَّارِ وَ مِنْ فِتْنَةِ الدَّجَّالِ.)) قَالُوْا وَمِمَّ ذَاكَ يَارَسُوْلَ اللّٰهِ ﷺ؟ قَالَ ((وَ اِنَّ الْكَافِرَ اِذَا وُضِعَ فِي قَبْرِهِ اَتَاهُ مَلَكٌ فَيَنْتَهِرُهُ فَيَقُوْلُ لَهُ: مَا كُنْتَ تَعْبُدُ؟ فَيَقُوْلُ: لاَ اَدْرِيْ. فَيُقَالُ لَهُ لاَ دَرَيْتَ وَ لاَ تَلَيْتَ. فَيُقَالُ لَهُ: مَا كُنْتَ تَقُوْلُ فِيْ هٰذَا الرَّجُلِ؟ فَيَقُوْلُ: كُنْتُ اَقُوْلُ مَا يَقُوْلُ النَّاسُ فَيَضْرِبُهُ بِمِطْرَاقٍ مِنْ حَدِيْدٍ بَيْنَ اُذُنَيْهِ، فَيَصِيْحُ صَيْحَةً يَسْمَعُهَا الْخَلْقُ غَيْرُ الثَّقَلَيْنِ)) رَوَاهُ اَبُوْ دَاوُدَ (صحيح)

హజ్రత్ అనస్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) బనూ నజ్జార్ తెగవారి తోటలోకి వెళ్ళారు. అక్కడ ఆయనకు ఏదో శబ్దం వినిపించింది. అది విని ఆయన కంగారుగా "ఈ సమాధులు ఎవరివి?" అని అడిగారు. అనుచరులు "ఇవి అజ్ఞాన కాలంలో చనిపోయినవారి సమాధులు" అని చెప్పారు. అందుకాయన "అగ్ని శిక్ష నుండి, దజ్జాల్ ఉపద్రవం నుంచి అల్లాహ్ శరణు వేడుకోండి" అని బోధించారు. అనుచరులు "దైవ ప్రవక్తా! ఎందుకని (చెబుతున్నారు ఈ మాట)?" అని అడిగారు.

అప్పుడు దైవప్రవక్త (సల్లం) ఇలా వివరించారు: ఖననం చేయబడే మృతుడు అవిశ్వాసి (లేక కపటి) అయినట్లయితే అతని దగ్గరికి ఒక దూత వచ్చి బాగా గద్దిస్తూ "నువ్వు ఎవరిని ఆరాధించేవాడివి?" అని అడుగుతాడు. దానికి అవిశ్వాసి (లేక కపటి)" నాకేం తెలీదు" అని అంటాడు. అందుకు సమాధానంగా దూత "నువ్వు నీ బుద్ధితోనూ ఆలోచించలేదు. (ఖుర్ఆనూ) చదవలేదు" అని మందలిస్తాడు. ఆ తర్వాత "ఆయన (అంటే ముహమ్మద్ (సల్లం) గురించి నువ్వు ఏమనేవాడివి?" అని అడుగుతాడు. దానికి అవిశ్వాసి (లేక కపటి) 'ఇతరులు ఏం చెబుతుండేవారో నేనూ అదే చెబుతుండేవాణ్ణి' అని అంటాడు. ఆ సమాధానం వినగానే దూత అతని రెండు చెవుల మధ్య (అంటే మెదడుమీద) ఇనుప గదలతో కొట్టటం మొదలుపెడతాడు. దాంతో అతను చాలా భయంకరంగా అరుస్తాడు. కేకలు పెడతాడు. అతని శబ్దం జిన్నాతులు, మానవులు తప్ప మిగతా సృష్టిరాశులన్నీ వింటాయి. (అబూదావూద్ సహీహ్)*

* కితాబుస్సున్నహ్ బాబుల్ మస్ అలతి ఫిల్ ఖబ్రి వ అజాబిల్ ఖబ్రి 3/3977.

https://teluguislam.net



عَنْ اَنَسٍ رَضِیَ اللّٰهُ عَنْهُ عَنِ النَّبِیِّ ﷺ قَالَ ((اَلْعَبْدُ اِذَا وُضِعَ فِیْ قَبْرِهٖ وَ تُوُلِّیَ وَ
ذَهَبَ اَصْحَابُهٗ حَتّٰی اِنَّهٗ لَیَسْمَعُ قَرْعَ نِعَالِهِمْ ، اَتَاهُ مَلَكَانِ فَاَقْعَدَاهُ فَیَقُوْلَانِ لَهٗ : مَا كُنْتَ
تَقُوْلُ فِیْ هٰذَا الرَّجُلِ مُحَمَّدٍ ﷺ ؟ فَیَقُوْلُ : اَشْهَدُ اَنَّهٗ عَبْدُاللّٰهِ وَ رَسُوْلُهٗ ، فَیُقَالُ : اُنْظُرْ اِلٰی
مَقْعَدِكَ مِنَ النَّارِ اَبْدَلَكَ اللّٰهُ بِهٖ مَقْعَدًا مِنَ الْجَنَّةِ))، قَالَ النَّبِیُّ ﷺ : (( فَیَرَاهُمَا جَمِیْعًا ،
وَ اَمَّا الْكَافِرُ اَوِ الْمُنَافِقُ فَیَقُوْلُ : لَا اَدْرِیْ كُنْتُ اَقُوْلُ مَا یَقُوْلُ النَّاسُ ، فَیُقَالُ : لَا دَرَیْتَ وَ
لَا تَلَیْتَ ، ثُمَّ یُضْرَبُ بِمِطْرَقَةٍ مِنْ حَدِیْدٍ ضَرْبَةً بَیْنَ اُذُنَیْهِ فَیَصِیْحُ صَیْحَةً یَسْمَعُهَا مَنْ یَلِیْهِ
اِلَّا الثَّقَلَیْنِ )) رَوَاهُ الْبُخَارِیُّ ...

హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: దాసుడు సమాధిలో ఖననం చేయబడిన తర్వాత అతని బంధుమిత్రులు ఇండ్లకు తిరిగి వెళుతున్నప్పుడు అతను వారి చెప్పుల శబ్దం వింటాడు. అతని దగ్గరికి ఇద్దరు దూతలు వచ్చి అతన్ని కూర్చోబెట్టి "నువ్వు ఆయన (అంటే ముహమ్మద్ (సల్లం)గురించి ఏమనేవాడివి?" అని అడుగుతారు. దానికి దాసుడు 'ఆయన దేవుని దాసుడు మరియు దైవ ప్రవక్త అని నేను సాక్ష్యం చెబుతున్నాను" అని అంటాడు. తర్వాత అతనితో "చూడు, నరకంలో ఈ స్థలం నీది. కాని అల్లాహ్ నీకు దీనికి బదులు స్వర్గంలో స్థానం ప్రసాదించాడు" అని చెప్పబడుతుంది. ఆ విధంగా అతను తన రెండు స్థానాలూ చూసుకుంటాడు.

అదే అవిశ్వాసో లేక కపటో అయినట్లయితే (ముంకిర్ నకీర్ ప్రశ్నలకు సమాధానంగా) అతను "(ముహమ్మద్ (సల్లం))ఎవరో నాకు తెలీదు. జనం ఏది చెబుతుండేవారో నేనూ అదే చెబుతుండేవాణ్ణి" అని అంటాడు. అప్పుడు అతన్ని "నువ్వు బుద్ధితో ఆలోచించలేదు (ఖుర్ఆనూ) చదవలేదు" అని మందలించి అతని రెండు చెవుల మధ్య ఇనుప సుత్తెలతో కొట్టటం జరిగింది. దాంతో అతను చాలా భయంకరంగా అరుస్తాడు. అతని శబ్దం జిన్నాతులు, మానవులు తప్ప చుట్టుప్రక్కల ఉండే సృష్టిరాశులన్నీ వింటాయి.

(బుఖారీ)[1]

## 117వ అంశం :

అవిశ్వాసి కోసం సమాధిలో అగ్ని పడక పరవబడుతుంది. అగ్ని వస్త్రాలు తొడిగించబడతాయి.

## 118వ అంశం :

అవిశ్వాసి సమాధిలో నరకంవైపు రంధ్రం చేసి అతనికి ఎడతెగకుండా నరకాగ్ని

---

1) కితాబుల్ జనాయెజ్ బాబుల్ మయ్యితు యస్మవు ఖఫిఖన్నిఆలి.

https://teluguislam.net



మరియు విషపూరితమైన గాలుల శిక్ష ఇవ్వబడుతుంది.

## 199వ అంశం :

అవిశ్వాసిని సమాధి గోడలు ఎంతగా నలిపివేస్తాయంటే అతని కుడివైపు పక్కటెముకలు ఎడమవైపు ప్రక్కటెముకల్లో చొచ్చుకుపోతాయి.

## 120వ అంశం :

సమాధిలో అవిశ్వాసిని ఇనుపగదతో కొట్టటానికి గుడ్డి, చెవిటి అయిన దూత నియమించబడతాడు.

عَنْ اَبِىْ هُرَيْرَةَ رَضِىَ اللّٰهُ عَنْهُ عَنِ النَّبِىِّ ﷺ قَالَ (( اِنَّ الْمَيِّتَ اِذَا وُضِعَ فِىْ قَبْرِهٖ اِنَّهٗ يَسْمَعُ خَفْقَ نِعَالِهِمْ حِيْنَ يُوَلُّوْنَ مُدْبِرِيْنَ وَ اِنَّ الْكَافِرَ اِذَا اُتِىَ مِنْ قِبَلِ رَأْسِهٖ فَلَا يُوْجَدُ شَىْءٌ ، ثُمَّ اُتِىَ عَنْ يَمِيْنِهٖ فَلَا يُوْجَدُ شَىْءٌ ، ثُمَّ اُتِىَ عَنْ شِمَالِهٖ فَلَا يُوْجَدُ شَىْءٌ ، ثُمَّ اُتِىَ مِنْ قِبَلِ رِجْلَيْهِ فَلَا يُوْجَدُ شَىْءٌ ، فَيُقَالُ لَهٗ : اِجْلِسْ فَيَجْلِسُ مَرْعُوْبًا خَائِفًا ، فَيُقَالُ : اَرَأَيْتَكَ هٰذَا الرَّجُلُ الَّذِىْ كَانَ فِيْكُمْ مَا ذَا تَقُوْلُ فِيْهِ ؟ وَ مَا ذَا تَشْهَدُ عَلَيْهِ ؟ فَيَقُوْلُ : اَىُّ رَجُلٍ ؟ وَ لَا يَهْتَدِىْ لِاِسْمِهٖ ، فَيُقَالُ لَهٗ : مُحَمَّدٌ ﷺ . فَيَقُوْلُ : لَا اَدْرِىْ ، سَمِعْتُ النَّاسَ قَالُوْا قَوْلًا فَقُلْتُ كَمَا قَالَ النَّاسُ . فَيُقَالُ لَهٗ : عَلٰى ذٰلِكَ حَيِيْتَ ، وَ عَلَيْهِ مِتَّ وَ عَلَيْهِ تُبْعَثُ اِنْ شَاءَ اللّٰهُ ثُمَّ يُفْتَحُ لَهٗ بَابٌ مِنْ اَبْوَابِ النَّارِ فَيُقَالُ لَهٗ : هٰذَا مَقْعَدُكَ مِنَ النَّارِ وَ مَا اَعَدَّ اللّٰهُ لَكَ فِيْهَا فَيَزْدَادُ حَسْرَةً وَ ثُبُوْرًا ، ثُمَّ يُفْتَحُ لَهٗ بَابٌ مِنْ اَبْوَابِ الْجَنَّةِ فَيُقَالُ لَهٗ : هٰذَا مَقْعَدُكَ مِنْهَا وَ مَا اَعَدَّ اللّٰهُ لَكَ فِيْهَا لَوْ اَطَعْتَهٗ فَيَزْدَادُ حَسْرَةً وَ ثُبُوْرًا ، ثُمَّ يُضَيَّقُ عَلَيْهِ قَبْرُهٗ حَتّٰى تَخْتَلِفَ فِيْهِ اَضْلَاعُهٗ ، فَتِلْكَ الْمَعِيْشَةُ الضَّنْكَةُ الَّتِىْ قَالَ اللّٰهُ ﴿ فَاِنَّ لَهٗ مَعِيْشَةً ضَنْكًا وَ نَحْشُرُهٗ يَوْمَ الْقِيٰمَةِ اَعْمٰى ﴾ (طه :124) رَوَاهُ الطَّبْرَانِىُّ وَ ابْنُ حِبَّانَ وَ الْحَاكِمُ (حسن)

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మృతుణ్ణి సమాధిలో పాతిపెట్టి అతని వారు ఇండ్లకు తిరిగివెళ్ళినపుడు అతను వారి చెప్పుల శబ్దం వింటాడు. మృతుడు గనక అవిశ్వాసి అయితే శిక్షించే దూత అతని తలవైపు నుంచి వస్తాడు. అక్కడ అతనికి (విశ్వాసం, సదాచరణ లాంటి) ఆటంకాలేవీ ఉండవు. తర్వాత (శిక్షించటానికి) కుడి వైపు నుంచి వస్తాడు. అటు కూడా ఎలాంటి ఆటంకాలూ ఉండవు. తర్వాత ఎడమవైపు నుంచి వస్తాడు. అక్కడ కూడా ఎలాంటి

https://teluguislam.net



ఆటంకాలూ ఉండవు. దూత అతన్ని "లే" అంటాడు. అవిశ్వాసి భయంభయంతో లేచి కూర్చుంటాడు. దూత అతన్ని "మీ దగ్గరికి పంపబడిన వ్యక్తి గురించి నువ్వు ఏమనేవాడివి. అతని గురించి నీ సాక్ష్యం ఏమిటి?" అని అడుగుతాడు. దానికి అవిశ్వాసి "ఏ వ్యక్తి" అంటాడు. అతనికి దైవప్రవక్త (సల్లం) గురించి ఏమీ తెలిసి ఉండదు. దూత "ముహమ్మద్ (సల్లం) గురించి" అని అంటాడు. దానికి అవిశ్వాసి "నాకేం తెలీదు. జనం ఆయన గురించి చెబుతూ ఉండగా విన్నదే నేనూ చెబుతూ ఉండేవాణ్ణి" అని అంటాడు. దూత అతనితో "నువ్వు సందేహంలో జీవితం గడిపావు. (ఆ సందేహస్థితిలోనే) మరణించావు. దైవం తలిస్తే (సందేహానికి గుణపాఠమైన పర్యవసానం) పైనే నువ్వు లేస్తావు" అని అంటాడు. ఆ తర్వాత నరకద్వారాల్లో ఒక ద్వారం తెరువబడుతుంది. అతనితో "అగ్నిలో నీ నివాసస్థలం, అల్లాహ్ నీకోసం సిద్ధం చేసి ఉంచిన ఇతర శిక్షలు ఇవిగో" అని అనటం జరుగుతుంది. అవి చూసిన తర్వాత అతని దుఃఖం, పశ్చాత్తాపం మరింత పెరిగిపోతుంది. ఆ తర్వాత అతని ముందు స్వర్గద్వారాల్లోని ఒక ద్వారం తెరువబడుతుంది. అతనితో "నువ్వు గనక (అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు) విధేయత చూపి ఉన్నట్లయితే నీ స్థానం ఇదై ఉండేది" అని చెప్పబడుతుంది. అది చూసిన తర్వాత అతని దు:ఖం, పశ్చాత్తాపం మరింత పెరిగిపోతుంది. తర్వాత అతని సమాధి ఇరుకుగా చేయబడుతుంది. దాంతో అతని శరీరంలోని ఒకవైపు ప్రక్కటెముకలు మరోవైపు ప్రక్కటెముకల్లోకి చొచ్చుకుపోతాయి. ఈ బాధకర జీవితాన్నే అల్లాహ్ దివ్యఖుర్‌ఆన్‌లో ఈ మాటల్లో ప్రస్తావించాడు. వానికి ప్రపంచంలో జీవితం ఇరుకవుతుంది. ప్రళయంనాడు మేము అతనిని అంధుడుగా లేపుతాము (తాహా : 124)

(తబ్రానీ హాకిమ్. ఇబ్నెహిబ్బాన్)

## 121వ అంశం :

సమాధిలో అవిశ్వాసి కోసం అగ్ని పడక పరవబడుతుంది. అతనికి అగ్ని వస్త్రాలు తొడిగించబడతాయి.

## 122వ అంశం :

సమాధిలో అవిశ్వాసికి వేడి విషపూరిత గాలి శిక్ష ఇవ్వటానికి నరకంవైపు ఒక రంధ్రం తెరువబడుతుంది.

## 123వ అంశం :

అవిశ్వాసిని సమాధి గోడలు ఎంతగా నలిపివేస్తాయంటే దాని వల్ల అతని కుడి పక్కటెముకలు ఎడమ పక్కటెముకల్లో చొచ్చుకుపోతాయి.

1) ముహ్‌యుద్దీన్ దీబ్‌గారి అత్తర్‌గీబ్ వత్తర్‌హీబ్ గ్రంథం. నాల్గొ సంపుటి 5225వ హదీసు.

https://teluguislam.net



## 124వ అంశం :

సమాధిలో అవిశ్వాసి దగ్గరికి అతని దుష్కర్మలు అత్యంత వికృత మనిషి రూపంలో వస్తాయి. అతన్ని చూసి అవిశ్వాసిలో భయాందోళనలు మరింత పెరిగిపోతాయి.

## 125వ అంశం :

అవిశ్వాసిని ఇనుప గదలతో కొట్టటానికి గుడ్డి, చెవిటి దూత నియమించబడతాడు. అతని దెబ్బలతో అవిశ్వాసి శరీరం నుజ్జు నుజ్జు అయిపోతుంది. ఆ తర్వాత దాన్ని మళ్లీ యధాతథంగా చేయబడుతుంది. మళ్లీ కొట్టి నుజ్జు నుజ్జు చేయటం జరుగుతుంది. ప్రళయం వరకూ అవిశ్వాసి ఇదే శిక్ష అనుభవిస్తూ ఉంటాడు.

عَنِ الْبَرَاءِ بْنِ عَازِبٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ : قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ (( وَ اِنَّ الْعَبْدَ الْكَافِرَ فَتُعَادُ رُوْحُهُ فِيْ جَسَدِهٖ ، وَ يَاْتِيْهِ مَلَكَانِ فَيُجْلِسَانِهٖ فَيَقُوْلَانِ لَهٗ : مَنْ رَبُّكَ؟ فَيَقُوْلُ : هَاهْ هَاهْ لَا اَدْرِيْ. قَالَ فَيَقُوْلَانِ لَهٗ : مَا دِيْنُكَ ؟ فَيَقُوْلُ : هَاهْ هَاهْ لَا اَدْرِيْ. قَالَ فَيَقُوْلَانِ لَهٗ : مَا هٰذَا الرَّجُلُ الَّذِيْ بُعِثَ فِيْكُمْ ؟ فَيَقُوْلُ : هَاهْ هَاهْ لَا اَدْرِيْ . فَيُنَادِيْ مُنَادٍ مِنَ السَّمَآءِ : اَنْ كَذَبَ فَافْرِشُوْهُ مِنَ النَّارِ (وَ الْبِسُوْهُ مِنَ النَّارِ) وَافْتَحُوْا لَهٗ بَابًا اِلَى النَّارِ فَيَاْتِيْهِ مِنْ حَرِّهَا وَ سَمُوْمِهَا ، وَ يُضَيَّقُ عَلَيْهِ قَبْرُهٗ حَتّٰى تَخْتَلِفَ فِيْهِ اَضْلَاعُهٗ ، وَ يَاْتِيْهِ رَجُلٌ قَبِيْحُ الْوَجْهِ ، قَبِيْحُ الثِّيَابِ مُنْتِنُ الرِّيْحِ . فَيَقُوْلُ : اَبْشِرْ بِالَّذِيْ يَسُوْءُكَ ، هٰذَا يَوْمُكَ الَّذِيْ كُنْتَ تُوْعَدُ . فَيَقُوْلُ : مَنْ اَنْتَ فَوَجْهُكَ الْوَجْهُ الْقَبِيْحُ يَجِيْءُ بِالشَّرِّ ! فَيَقُوْلُ : اَنَا عَمَلُكَ الْخَبِيْثُ . فَيَقُوْلُ : رَبِّ لَا تُقِمِ السَّاعَةَ . )) وَ فِيْ رِوَايَةٍ لَهٗ بِمَعْنَاهُ وَ زَادَ (( فَيَاْتِيْهِ آتٍ قَبِيْحُ الْوَجْهِ ، قَبِيْحُ الثِّيَابِ ، مُنْتِنُ الرِّيْحِ . فَيَقُوْلُ : اَبْشِرْ بِهَوَانٍ مِنَ اللّٰهِ وَ عَذَابٍ مُقِيْمٍ . فَيَقُوْلُ : بَشَّرَكَ اللّٰهُ بِالشَّرِّ ، مَنْ اَنْتَ ؟ فَيَقُوْلُ : اَنَا عَمَلُكَ الْخَبِيْثُ كُنْتَ بَطِيْئًا عَنْ طَاعَةِ اللّٰهِ سَرِيْعًا فِيْ مَعْصِيَتِهٖ فَجَزَاكَ اللّٰهُ شَرًّا ، ثُمَّ يُقَيَّضُ لَهٗ اَعْمٰى اَصَمُّ اَبْكَمُ فِيْ يَدِهٖ مِرْزَبَّةٌ لَوْ ضُرِبَ بِهَا جَبَلٌ كَانَ تُرَابًا ، فَيَضْرِبُهٗ ضَرْبَةً فَيَصِيْرُ تُرَابًا ، ثُمَّ يُعِيْدُهُ اللّٰهُ كَمَا كَانَ ، فَيَضْرِبُهٗ ضَرْبَةً اُخْرٰى فَيَصِيْحُ صَيْحَةً يَسْمَعُهٗ كُلُّ شَيْءٍ اِلَّا الثَّقَلَيْنِ . قَالَ الْبَرَاءُ ثُمَّ يُفْتَحُ لَهٗ بَابٌ مِنَ النَّارِ وَ يُمَهَّدُ لَهٗ مِنْ فُرُشِ النَّارِ )) رَوَاهُ اَحْمَدُ (حسن)

హజ్రత్ బరా బిన్ అజిబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: (సమాధిలో) అవిశ్వాసి ఆత్మ అతని శరీరంలోకి పంపబడిన తర్వాత

https://teluguislam.net



అతని దగ్గరికి ఇద్దరు దూతలు వచ్చి అతన్ని లేపి కూర్చోబెడతారు. తర్వాత "నీ ప్రభువు ఎవరు?" అని అడుగుతారు అందుకు అవిశ్వాసి "అయ్యో! నాకు తెలీదే" అంటాడు. దూతలు అతన్ని "నీ ధర్మం ఏది?" అని అడుగుతారు" అందుకు అవిశ్వాసి "అయ్యో! నాకు తెలీదే" అంటాడు. తర్వాత దూతలు "మీ దగ్గరికి పంపబడిన వ్యక్తి ఎవరు" అని అడుగుతారు. దానికి కూడా అతను "అయ్యో నాకు తెలిదే" అని అంటాడు. అప్పుడు ఆకాశం నుంచి 'అతను చెప్పేది అబద్ధం, అతని కోసం అగ్ని పడక వేయండి. అతనికి అగ్ని వస్త్రాలు తొడిగించండి. తర్వాత అతని కోసం నరకంపైపు ఒక ద్వారం తెరువండి' అని ఎవరో ఆదేశించినట్లు శబ్దం వస్తుంది. అటు నుంచి అతనికి నరకపు వేడి విషపూరిత గాలి వస్తూ ఉంటుంది. అతని సమాధి అతనికి ఇరుకుగా మారుతుంది. దాంతో అతని శరీరంలోని ఒకవైపు ఎముకలు మరోవైపు ఎముకల్లోకి చొచ్చుకుపోతాయి. ఆ తర్వాత అతని దగ్గరికి ఒక కురూపి అపరిశుభ్ర బట్టల్తో వస్తాడు. అతని దగ్గరి నుంచి దుర్వాసన వస్తూ ఉంటుంది. అతనొచ్చి "నీకు అవమానకరమైన, శాశ్వతమైన శిక్ష పడుతుందనే శుభవార్త విను" అని అంటాడు. దానికి అవిశ్వాసి నీ "పాడుగాను అసలు ఎవరు నువ్వు?" అని అడుగుతాడు. దానికతను "నేను నీ దురాచరణను. (ప్రపంచంలో) నువ్వు అల్లాహ్‌కు విధేయత చూపమంటే వాయిదాలు వేసేవాడివి. ఆయన పట్ల అవిధేయతకు పాల్పడటానికయితే ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండేవాడివి. అల్లాహ్ నీకు అత్యంత హీనమైన ప్రతిఫలం ప్రసాదించుగాక!" అని శపిస్తాడు. ఆ తర్వాత ఆ అవిశ్వాసిని శిక్షించటానికి ఒక గుడ్డి, చెవిటి దూత నియమించబడతాడు. అతని చేతిలో ఇనుప గద ఉంటుంది. ఆ గదతో కొండను కొడితే కొండ కూడా తుక్కు తుక్కు అయిపోతుంది. దూత అతన్ని చాలా దారుణంగా కొడతాడు. అతని ఒకే దెబ్బకు అవిశ్వాసి నుజ్జు నుజ్జు అయిపోతాడు. అల్లాహ్ అతన్ని మళ్ళీ యధాస్థితికి మారుస్తాడు. (అంటే అతని శరీరం మామూలు స్థితికి వచ్చేస్తుంది) తర్వాత దూత అతన్ని రెండోసారి కొడితే అతను చాలా భయంకరంగా అరుపులు, కేకలు మొదలుపెడతాడు. జిన్నాతులు మానవులు తప్ప ప్రాణమున్న ప్రతి సృష్టి రాశి ఆ శబ్దం వింటుంది.

బరా (రజి) ఉవాచ :- ఆ తర్వాత అతని కొరకు అగ్నివైపు ద్వారం తెరువబడుతుంది. అతని కొరకు అగ్ని పడక వేయబడుతుంది. (అహ్మద్ - హసన్)[1]

## 126వ అంశం :

సమాధిలో అవిశ్వాసిని కుట్టటానికి, కాటేయటానికి తేళ్లు, పాములు ఉంటాయి. వాటిలో ఒక్కటయినా భూమ్మీద ఊదితే ఇంకెప్పుడూ భూమ్మీద ఏమీ మొలకెత్తదు.

---

1) ముహ్‌యుద్దీన్ దీబ్‌గారి అత్తర్‌గీబ్ వత్తర్‌హీబ్ గ్రంథం నాల్గో సంపుటి 5221వ హదీసు.

https://teluguislam.net



عَنْ اَبِیْ هُرَیْرَةَ رَضِیَ اللّٰهُ عَنْهُ قَالَ شَهِدْنَا جَنَازَةً مَعَ نَبِیِّ اللّٰهِ ﷺ فَلَمَّا فَرِغَ مِنْ دَفْنِهَا، وَ انْصَرَفَ النَّاسُ ، قَالَ نَبِیُّ اللّٰهِ ﷺ ((اِنَّهُ الْآنَ یَسْمَعُ خَفْقَ نِعَالِكُمْ ، اَتَاهُ مُنْكَرٌ وَ نَكِیْرٌ اَعْیُنُهُمَا مِثْلُ قُدُوْرِ النُّحَاسِ ، وَ اَنْیَابُهُمَا مِثْلُ صَیَاصِی الْبَقَرِ ، وَ اَصْوَاتُهُمَا مِثْلُ الرَّعْدِ ، فَیُجْلِسَانِهِ فَیَسْأَلاَنِهِ مَا كَانَ یَعْبُدُ وَ مَنْ كَانَ نَبِیُّهُ ، فَاِنْ كَانَ مِمَّنْ یَعْبُدُ اللّٰهَ قَالَ : اَعْبُدُ اللّٰهَ ، وَ نَبِیِّیْ مُحَمَّدٌ ﷺ ، جَاءَنَا بِالْبَیِّنَاتِ وَ الْهُدٰی فَآمَنَّا بِهِ وَ اتَّبَعْنَاهُ ، فَذٰلِكَ قَوْلُ اللّٰهِ ﴿یُثَبِّتُ اللّٰهُ الَّذِیْنَ آمَنُوْا بِالْقَوْلِ الثَّابِتِ فِی الْحَیٰوةِ الدُّنْیَا وَ فِی الْاٰخِرَةِ ......﴾ (ابراهیم : 27) فَیُقَالُ لَهُ : عَلَی الْیَقِیْنِ حَیِیْتَ ، وَ عَلَیْهِ مِتَّ ، وَ عَلَیْهِ تُبْعَثُ ثُمَّ یُفْتَحُ لَهُ بَابٌ اِلَی الْجَنَّةِ ، وَ یُوَسَّعُ لَهُ فِیْ حُفْرَتِهِ وَ اِنْ كَانَ مِنْ اَهْلِ الشَّكِّ ، قَالَ: لَا اَدْرِیْ ، سَمِعْتُ النَّاسَ یَقُوْلُوْنَ شَیْئًا فَقُلْتُهُ ، فَیُقَالُ لَهُ : عَلَی الشَّكِّ حَیِیْتَ ، وَ عَلَیْهِ مِتَّ ، وَ عَلَیْهِ تُبْعَثُ . ثُمَّ یُفْتَحُ لَهُ بَابٌ اِلَی النَّارِ ، وَ تُسَلَّطُ عَلَیْهِ عَقَارِبُ وَ تَنَانِیْنُ لَوْ نَفَخَ اَحَدُهُمْ عَلَی الدُّنْیَا مَا اَنْبَتَتْ شَیْئًا تَنْهَشُهُ ، وَ تُؤْمَرُ الْاَرْضُ فَتَنْضَمُّ عَلَیْهِ حَتّٰی تَخْتَلِفَ اَضْلَاعُهُ )) رَوَاهُ الطَّبْرَانِیُّ فِی الْاَوْسَطِ (حسن)

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం: మేము ఒక జనాజాలో దైవప్రవక్త వెంట ఉన్నాం. ఖనన సంస్కారాలు జరిగి జనం తిరిగి వెళ్ళి పోతున్నప్పుడు దైవప్రవక్త (సల్లం) ఇలా చెప్పారు: ఇప్పుడు ఇతను మీ చెప్పుల శబ్దం వింటాడు. ఇతని దగ్గరికి ముంకిర్, నకీర్‌లు వస్తారు. వారి కళ్లు ఇత్తడి డేగిసాలంత (పెద్దవిగా) ఉంటాయి. పళ్ళు ఆవుకొమ్ముల్లా ఉంటాయి. కంఠం పిడుగు గర్జనలా ఉంటుంది. ఆ ఇద్దరు ఇతన్ని కూర్చోబెట్టి తను ఎవరిని ఆరాధించేవాడో అడుగుతారు. ఒకవేళ ఇతను అల్లాహ్‌ను ఆరాధించేవాడయితే "నేను అల్లాహ్‌ను ఆరాధిస్తున్నాను. నా ప్రవక్త ముహమ్మద్ (సల్లం). ఆయన మా దగ్గరికి (దైవదౌత్యపు) స్పష్టమైన నిదర్శనాలు తీసుకొని వచ్చారు. మేము ఆయన్ని విశ్వసించాము. ఆయన్ని అనుసరించాము" అని అంటాడు. ఒక స్థిరమైన వాక్కు ఆధారంగా ఇహలోకంలోనూ, పరలోకంలోనూ విశ్వాసులకు అల్లాహ్ నిలకడను ప్రసాదిస్తాడు" అన్న దైవ సూక్తికి భావం ఇదే (ఇబ్రాహీమ్ సూరా 27వ సూక్తి). తర్వాత అతనితో "నువ్వు నమ్మకంతో జీవితం గడిపావు. నమ్మకం ఉన్న స్థితిలోనే నీకు చావు వచ్చింది. నువ్వు నమ్మకం మీదే లేస్తావు" అని చెప్పటం జరుగుతుంది. అతని కోసం స్వర్గంవైపు ఒక ద్వారం తెరువబడుతుంది. అతని సమాధి విశాలమవుతుంది.

ఒకవేళ మృతుడు (అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త గురించి) సందేహం కలవాడయితే (ముంకిర్ నకీర్ వేసే ప్రశ్నలకు) అతను "నాకేం తెలీదు. జనం ఏదైతే

https://teluguislam.net


చెబుతుండగా విన్నానో నేనూ అదే చెప్పాను" అని అంటాడు. అప్పుడు అతనితో "నువ్వు సందేహం మీద జీవితం గడిపావు. సందేహం మీదే నీకు మరణం వచ్చింది. తిరిగి సందేహం మీదే నువ్వు లేస్తావు" అని చెప్పటం జరుగుతుంది. ఆ తర్వాత అతని కొరకు నరకం వైపు ఒక ద్వారం తెరువబడుతుంది. అతని మీద ఎలాంటి విషపూరితమైన తేళ్లు, సర్పాలు వదలబడతాయంటే వాటిలో ఒక్కటయినా (ఒక తేలు లేక సర్పం అయినా) భూమ్మీద ఊదితే ఇక భూమ్మీద ఏమీ మొలకెత్తదు. అలాంటి తేళ్లు, సర్పాలు అతన్ని కాటేస్తూ ఉంటాయి. అతని కోసం ఇరుకుగా అయిపోమని భూమికి ఆజ్ఞ అవుతుంది. (అది ఎంత ఇరుకుగా అయిపోతుందంటే) ఆ ఒత్తిడికి అతని శరీరంలోని ఒకవైపు ఎముకలు, మరోవైపు ఎముకల్లోకి చొచ్చుకొని పోతాయి.

(తబ్రానీ దీనిని ఔసత్ గ్రంథంలో పొందుపరిచారు)[1]

గమనిక:- పాములు, తేళ్లు కుట్టే శిక్ష అవిశ్వాసులకు నరకంలోనూ ఉంటుందన్న విషయం గమనార్హం. నరక సర్పాల గురించి చెబుతూ దైవప్రవక్త (సల్లం) అవి ఒంటెల్లా ఉంటాయనీ, అవి ఒకసారి కాటేస్తే నరకవాసికి నలభైయేండ్ల దాకా వాటి విషం ప్రభావం చూపుతుంద'ని అన్నారు. తేళ్ల గురించి అవి గాడిదలంత ఉంటాయనీ, అవి ఒకసారి కాటేస్తే నరకవాసికి నలభై యేండ్ల దాకా వాటి విషం ప్రభావం చూపుతుందని" చెప్పారు.

(అహ్మద్)

## 127వ అంశం :

సమాధిలో అవిశ్వాసి మీద తొంభైతొమ్మిది సర్పాలు వదలబడతాయి. ఒక్కో సర్పానికి డెబ్బైమూతులు ఉంటాయి. ఒక్కో మూతిపై ఏడు తలలుంటాయి. ఈ సర్పాలు ప్రళయం వరకూ అవిశ్వాసిని కాటేస్తూ ఉంటాయి.

عَنْ اَبِیْ هُرَيْرَةَ رَضِیَ اللّٰهُ عَنْهُ عَنْ رَسُوْلِ اللّٰهِ ﷺ قَالَ (( اِنَّ الْمُؤْمِنَ فِیْ قَبْرِهٖ لَفِیْ رَوْضَةٍ خَضْرَاءَ فَيُرَحَّبُ لَهٗ قَبْرُهٗ سَبْعُوْنَ ذِرَاعًا ، وَ يُنَوَّرُ لَهٗ كَالْقَمَرِ لَيْلَةَ الْبَدْرِ اَتَدْرُوْنَ فِيْمَا اُنْزِلَتْ هٰذِهِ الْاٰيَةُ ﴿ فَاِنَّ لَهٗ مَعِيْشَةً ضَنْكًا وَ نَحْشُرُهٗ يَوْمَ الْقِيٰمَةِ اَعْمٰى ﴾(طه : 124) قَالَ : اَتَدْرُوْنَ مَا الْمَعِيْشَةُ الضَّنْكُ؟ قَالُوْا : اَللّٰهُ وَ رَسُوْلُهٗ اَعْلَمُ . قَالَ : عَذَابُ الْكَافِرِ فِیْ قَبْرِهٖ ، وَالَّذِیْ نَفْسِیْ بِيَدِهٖ يُسَلَّطُ عَلَيْهِ تِسْعَةٌ وَ تِسْعُوْنَ تِنِّيْنًا ، اَ تَدْرُوْنَ مَا التِّنِّيْنُ؟ سَبْعُوْنَ حَيَّةً لِكُلِّ حَيَّةٍ سَبْعَةُ رُؤُوْسٍ يَلْسَعُوْنَهٗ وَ يَخْدِشُوْنَهٗ اِلٰى يَوْمِ الْقِيٰمَةِ )) رَوَاهُ اَبُوْ يَعْلٰى وَ ابْنُ حِبَّانَ

(حسن)

---


1) ముహ్యుద్దీన్ దీబ్‌గారి అత్తర్‌గీబ్ వత్తర్‌హీబ్ నాల్గో సంపుటి 5223వ హదీసు

https://teluguislam.net



హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు. విశ్వాసి తన సమాధిలో ఒక సస్యశ్యామలమైన తోటలో ఉన్నట్లు ఉంటాడు. అతని సమాధి డెబ్భైగజాలు (అంటే 35 మీటర్లు) విశాలమవుతుంది. అందులో నిండు పౌర్ణమిలాంటి కాంతి వెదజల్లబడుతుంది. (తర్వాత దైవప్రవక్త (సల్లం) తన అనుచరులను) ఈ సూక్తిలో "నా జ్ఞాపికకు విముఖుడైన వానికి ప్రపంచంలో జీవితం ఇరుకవుతుంది. ప్రళయం నాడు మేము అతడిని అంధుడిగా లేపుతాము" అనే సూక్తిలో అల్లాహ్ ఏమని సెలవిచ్చాడో మీకు తెలుసా? ఇరుకైన జీవితమంటే ఏమిటో అర్థమయిందా?" అని అడిగారు. అనుచరులు "దైవానికి, దైవప్రవక్తకే బాగా తెలుసు" అని విన్నవించుకున్నారు. అప్పుడు ఆయన ఇలా వివరించారు: "అవిశ్వాసికి ఇవ్వబడే శిక్ష అని దాని భావం. ఎవరి చేతిలోనయితే నా ప్రాణముందో ఆయన సాక్షిగా చెబుతున్నాను. (సమాధిలో) అవిశ్వాసిపైకి తొంభైతొమ్మిది సర్పాలు వదలబడతాయి. ఒక్క సర్పానికి డెబ్భై మూతులు ఉంటాయి. ఒక్కో మూతిపై ఏడు తలలుంటాయి. ఈ సర్పాలు ప్రళయం వరకూ అవిశ్వాసిని కాటేస్తూ గాయపరుస్తూ ఉంటాయి.

(అబూయాలా, ఇబ్నె హిబ్బాన్ -హసన్)[1]



1) ముహ్యుద్దీన్ దీబ్‌గారి అత్తర్‌గీబ్ వత్తర్‌హీబ్ నాల్గో సంపుటి 5216వ హదీసు.